# సౌందర్యలహరి

(సరసమైన కథలు)



జంధ్యం వెంకటేష్‌బాబు

# సౌందర్యలహరి

## జంధ్యం వెంకటేష్ బాబు


శ్రీనందన్ బుక్ హౌస్

షాపు నెం. 54/1, హెచ్.ఐ.జి. - II, బ్లాక్ - 12

మెయిన్‌రోడ్, బాగ్‌లింగంపల్లి, హైదరాబాదు - 500 044

email : srinananbooks@gmail.com

Cell : 8686 87 2669

# సౌందర్యలహరి

(కథల సంపుటి)

**జంధ్యం వెంకటేష్ బాబు**

ప్రథమ ముద్రణ: ఆగస్ట్ 2015

<u>ముఖచిత్రం:</u> శివాజీ తుంబలి

<u>డి.టి.పి.</u>

ధరణి గ్రాఫిక్స్, 9703295742

ప్రింటర్

జె.వి.ప్రింటర్స్

బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్

ప్రచురణ

**శ్రీనందన్ బుక్ హౌస్**

బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్, ఫోన్ 8686 87 2669

వెల: రూ॥ **75.00**

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | **సౌందర్యలహరి**<br>స్వాతి సపరి వారపత్రిక 2.1.98 సంచిక | 4 |
| 2. | **ఎవరు నేర్పేరమ్మా ఈ కొమ్మకు**<br>స్వాతి సపరి వారపత్రిక 6.10.2000 సంచిక | 14 |
| 3. | **అనుభవం**<br>స్వాతి సపరి వారపత్రిక 22.10.99 సంచిక | 22 |
| 4. | **సహజ సమర్పితం**<br>స్వాతి సపరి వారపత్రిక 30.8.2013 సంచిక | 30 |
| 5. | **అభిజ్ఞానదృశ్యం**<br>స్వాతిసపరి వారపత్రిక 30.8.90 సంచిక | 38 |
| 6. | **క్షణికం**<br>మనదేశం మాసపత్రిక | 48 |
| 7. | **బావగారొచ్చారు**<br>శ్రీకారం మాసపత్రిక మే సంచిక | 56 |
| 8. | **విచక్షణ**<br>శ్రీకారం మాసపత్రిక ఎప్రిల్ 1997 సంచిక | 66 |
| 9. | **రసభంగం**<br>శ్రీకారం మాసపత్రిక మార్చి 1997 సంచిక | 72 |
| 10. | **'వెన్నెల' వేళ**<br>'శ్రీకారం' మాసపత్రిక ఫిబ్రవరి 1997 సంచిక | 80 |




# సౌందర్యలహరి

స్వాతి సపరి వారపత్రిక 2.1.98 సంచిక

స్వాతి సపరి వారపత్రిక సౌజన్యంతో...

స్కూటర్ 'స్టూడియో' పార్కింగ్ ప్లేస్‌లో పెట్టి 'ఫ్లోర్' వైపు నడవసాగాను. పదడుగు లేశాక ఫస్ట్‌ఫ్లోర్ ముందు కూర్చుని వున్న జూనియర్ ఆర్టిస్టులు కనిపించారు. వారి ముఖాలకు మేకప్ చేసివుంది. అందరివీ ఒకే రకం దుస్తులు. బొడ్డుకు జానెడు కింద, మోకాలికి జానెడు పైవరకూ పీలికల్లా వేలాడుతున్న పల్చటి బట్టలు.

ఒకప్పుడు నేను స్టూడియోలోకి జర్నలిస్ట్‌గా తొలిసారి అడుగుపెట్టినప్పుడు వుండీలేనట్టుగా వున్న బట్టలు కట్టుకుని, అటునిటు తిరుగాడే జూనియర్ ఆర్టిస్టుల్ని చూసి ఆశ్చర్యపడేవాడిని. అలా ముప్పాతిక నగ్నంగా తిరగడం, వీరికి సిగ్గనిపించదా అనిపించేది. ఆ తర్వాత మెల్లగా అర్థమైంది.

అదో ప్రొఫెషన్. ఆ వృత్తికి అలా వుండడం తప్పదు. సిగ్గు అని మడి కట్టుకుని కూర్చుంటే ఏ వేషమూ రావు. కడుపునిండా తిండి దొరకదు.

అదీ జూనియర్ ఆర్టిస్టుల పరిస్థితి.

వారిని చూడటంతోనే అక్కడేదో డ్యాన్స్ పిక్చరైజేషన్ జరగబోతుందని తెలిసిపోయింది. ఫ్లోర్ డోర్ తెరుచుకుని లోపలికి అడుగుపెట్టాను. ఊహించింది నిజమే! ఫ్లోర్‌లో కొత్తగా ఓ 'సెట్' వేసి వుంది. ఆ సెట్‌లో డైరెక్టర్, కెమెరామెన్‌కి తనకి కావలసిన యాంగిల్స్ కోసం కాబోలు చెపుతున్నాడు.

యూనిట్ జనంతో ఫ్లోర్ కళకళలాడుతోంది.

యూనిట్ జనంతో నాకేం అవసరం లేదు. నాకు కావలసింది తారల ఇంటర్వ్యూలు.

ఎవరైనా ఆర్టిస్టులు అక్కడున్నారేమోనని చూట్టూ చేశాను. 'రాకేష్' కనిపించాడు.

నేను ముఖం మీద నవ్వు పులుముకుని "హలో సార్" అంటూ అతడి వైపు నడిచాను.

అతడూ నన్ను చేసి "హలో....హలో! రండి...రండి" అంటూ పక్కనే వున్న ఛెయిర్ కాస్త జరిపాడు. వెళ్ళి కూర్చున్నాను.

రాకేష్ ఇండస్ట్రీలో ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న హీరో. అతడికి జనంలో ఫాలోయింగ్ పెరుగుతోంది. అలాంటి ఆఫ్ కమింగ్ ఆర్టిస్టులు, జర్నలిస్టులతో సత్సంబంధాలు పెట్టుకోవాలనుకుంటారు. జర్నలిస్టుల ద్వారా జనానికి మరింత దగ్గర కావాలనుకుంటారు.

"చెప్పండి సార్" అంటూ పెన్, పాకెట్ నోట్‌బుక్ చేతిలోకి తీసుకున్నాను.

"అడగండి" అన్నాడు రాకేష్.

ఇంటర్వ్యూ మొదలైంది. అవన్నీ రొటీన్ ప్రశ్నలు- జవాబులే! ఇంచుమించు ఇంటర్వ్యూ ముగించబోతుండగా అతడు అన్నాడు-

"రమేష్‌జీ! ఈరోజు నేను స్పెషల్‌గా ఫీలయ్యే ఓ సంఘటన మీకు చెప్పమంటారా?"

"భలేవారే! చెప్పండి సార్" అన్నాను కాస్త ముందుకు వంగుతూ. అలా వాళ్ళు స్పెషల్‌గా ఫీలయ్యేదే, మాకూ మంచి న్యూస్ ఐటమ్ అవుతుంది.

"మీకు 'సహజ'గారు తెలుసు కదా?"

"ఆర్టిస్ట్ సహజా?"

"అవును"

'ఆవిడ తెలియకపోవడమేమిటి? పదిహేనేళ్ళక్రితం వరకూ తన ఊపులతో, వంపులతో జనాన్ని వెర్రెత్తించిన క్లబ్ డ్యాన్సర్ ఆమె. అప్పట్లోనే ముప్పాతిక భాగం వళ్ళు చూపించి 'సెక్స్ బాంబ్'గా పెరు తెచ్చుకున్న నటి. జనం ఆమె హుషారయిన పాట కోసమే ఒక్కో సినిమాను పదేసిసార్లు చూశారంటే ఆశ్చర్యంలేదు. నేను సొంతంగా సినిమాల కెళ్లే వయసు వచ్చేసరికి, ఆమె తెలుగు తెరకు దూరమవుతోంది. కొత్త నీరు ప్రవేశించి, పాతనీరుని ఆవతలికి నెట్టేసింది.' మరి అలాంటి 'సహజ' గురించి రాకేష్ ఏం చెప్పబోతున్నాడు. చాలా క్యూరియాసిటీ కలిగింది నాకు.

"మీకు తెలుసా? నేను కాలేజీ చదివేప్పుడు సహజ సినిమాలు పిచ్చిగా చూసేవాడ్ని..."

అప్పట్లో సహజ కుర్రకారుకి స్వప్నసుందరి అని నాకు తెలుసు.

".....మనలో మాట!ఇది వ్రాయకండి.....నా హాస్టల్ రూమ్‌లో ఎటు చూసినా సహజ పోస్టర్స్ ఉండేవి. ఎన్నో రాత్రులు ఆమెను తలచుకుని దిండును కావలించుకుని పడు కునేవాడిని...."

ఇందులో అసహజమేమీ లేదు.ప్రపంచం మొత్తం మీదా ప్రతి యువకుడూ కనీసం ఏదో రకంగా ఏదో ఒక్క సమయంలోనైనా,తనకిష్టమైన తారను 'ఏదోరకంగా' 'ఏదోరూపంలో' తలచుకుంటాడు. అలా ఊహించుకోనివారు కోటికొక్కరు కూడా వుండరని నా నమ్మకం.

అతడు కంటిన్యూ చేశాడు.

"....అప్పట్లో ఆమెను దగ్గరగా చూడాలనుకుని, ఓసారి మద్రాసుకు కూడా వెళ్ళాను. కానీ నన్నెవరూ స్టూడియోలోకి రానివ్వలేదు."

"అయ్యో" అన్నాను.

"కాలేజీ అయ్యాక అతి ఇష్టంతో సినిమాల్లోకి వచ్చాను. పదేళ్ళు కష్టపడ్డా. ఇప్పుడు హీరోగా మారగలిగాను. ఒకవిధంగా చెప్పాలంటే- నేను సినిమా యాక్టర్ కావడానికి ఇన్‌స్పిరేషన్ సహజనే! జీవితంలో ఒక్కసారైనా ఆమె నడుము చుట్టూ చేతులు వేసి డ్యాన్స్ చేయాలనే బలమైన కోరికే నన్ను సినిమా ఇండస్ట్రీ వైపు లాక్కొచ్చిందని నేను అనుకుంటున్నాను. కానీ బ్యాడ్‌లక్ ఏమిటంటే, నేను ఒక స్థాయికొచ్చేసరికి ఆమె రిటైరై పోయింది." నవ్వాడు రాకేష్. అతడి కళ్ళల్లో చాలా నిరాశ కదలాడింది.

మా ఇద్దరి మధ్య కొద్ది క్షణాలు నిశ్శబ్దం.

కొద్దిసేపటి తరవాత నేనే అన్నాను "పోనీ ఆమెతో డ్యాన్స్ చేయకపోతే పోయారు. మద్రాసెళ్ళినప్పుడు ఆమె ఇంటికెళ్ళి చూసి రావల్సింది. మీరిప్పుడు హీరో కాబట్టి ఆమె మీతో బాగా మాట్లాడుతుంది."

"అదే చెప్పబోతున్నాను. నేనిప్పుడు మద్రాసు కూడా వెళ్ళనవసరం లేదు. ఆమె ఇప్పుడు రెండో ఫ్లోర్‌లోనే ఉంది" అన్నాడు రాజేష్.

నేను అదిరిపడ్డాను. "సహజగారు మళ్ళీ మళ్ళీ సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారా!" కాస్త సంతోషం, మరికాస్త ఆశ్చర్యం కలగలిపి అడిగాను. ఈ విషయం ఇంకా ప్రెస్‌కి తెలియదు.

"అవును. పవన్ సినిమాలో అత్తగారి పాత్ర వేస్తున్నారట. ఆమె ఒప్పుకుంటుందని నిన్నటివరకూ నిర్మాతలకు నమ్మకం లేదు. అందుకే ప్రెస్‌కి చెప్పలేదు."

"అయితే ఇంకేం మీ కల నిజమైంది. పక్క సెట్లో వున్న సహజగారిని కలసి నాతో చెప్పిన విషయాలు ఆమెకు చెప్పండి. ఆమె సంతోషపడుతుంది."

రాకేష్ కొద్దిక్షణాలు మౌనంగా వున్నాక ''లేదు....నాకు ఆమెను కలుసుకోవాలనిపించటంలేదు. అందుకే ఆమె అక్కడ వుందని తెలియగానే హుషారుగా, చిరకాల వాంఛ తీరబోతున్నంత ఆనందంగా ఫ్లోర్‌డోర్ వరకూ వెళ్ళిన నేను తిరిగి వచ్చేశాను" చెప్పాడు.

"అదేం"? విస్మయంగా అడిగాను.

"రమేష్‌జీ! నేను ఉహించుకుని, ఆరాధించిన సహజ పాతికేళ్ళ వయసులో అందంగా అప్సరసలా వుండేది. ఇప్పటికీ నా కళ్ళముందు కదలాడే సహజ అలాగే వుంది. ఇప్పుడెళ్ళి 'ఈ సహజగారిని' చూస్తే, 'ఆ సహజ' రూపం చెదిరిపోతుందేమో!

ఈ పదేళ్ళలో ఆమె లావైపోయి, వెంట్రుకలు తెల్లబడిపోయివుంటే, ఒకనాటి సౌందర్యలహరి స్థానంలో ఆ కొత్తరూపం ప్రతిష్టించుకోవలసి వస్తుంది. ఇప్పుడు భార్యా, పరిచయస్తులలో వచ్చే శారీరక మార్పులు గమనిస్తూ వుంటాం. అది వాస్తవం. దాన్ని మనం దూరం చేయలేం. కానీ ఇది ఊహ. ఆమె నా ఊహాసుందరి. ఊహ ఎప్పుడూ అందంగా వుండాలి. అప్పుడే అవి హాయినిస్తాయి. అందుకే నా సౌందర్యలహరిని అందంగా స్వప్నంలో ఉంచుకుందామనే ఆమెను చూడకుండా వచ్చేశా"

అది మంచి విశ్లేషణ అనిపించింది. ఆ విషయాన్ని నోట్ చేసుకుని అతడి దగ్గర సెలవు తీసుకుని వచ్చేశాను. సెకండ్ ఫ్లోర్‌లోకెళితే, సహజగారు కనిపించారు. ఆమెకు నన్ను పరిచయం చేసుకుని పక్కన కూర్చున్నాను.

నిజమే! రాకేష్ ఊహించినట్టు ఆమె బాగా లావైపోయింది. ముఖంలో ముడుతలొచ్చాయి. వెంట్రుకలు బాగా తెల్లబడ్డాయి. నేను సినిమాలలో చూసిన సహజకు, ఈమెకు ఎంత తేడా?!

ఆమెతో కాసేపు ముచ్చటించి, నేను వ్రాసుకోదగ్గ విషయాలు రాబట్టుకున్నాను.

స్టూడియో నుండి ఆఫీసుకొచ్చేసరికి, మధ్యాహ్నమైంది. కేంటిన్‌కెళ్ళి టిఫిన్ చేసి, వచ్చి నా సీట్లో కూర్చుని రాకేష్ ఇంటర్వ్యూని వివరంగా వ్రాయబోతుంటే అటెండర్ వచ్చి చెప్పాడు.

"సార్! మీకు ఫోన్ వచ్చింది."

ఫోన్ ఎడిటర్‌గారి ఛాంబర్‌లో వుంది. నేను పెన్ టేబుల్ మీద పెట్టి ఛాంబర్‌లో కెళ్ళాను. "హలో"

"హలో రమేష్‌గారా?"

ఎంత తియ్యనిదా గొంతు!? వేల స్వరాల మధ్య వినిపించినా నేనా గొంతు గుర్తుపట్టగలను.

"లీలా" అన్నాను అప్రయత్నంగానే.

"రమేష్.....నువ్వేనా?.....నేను లీలని...ఉదయం నుండి రెండు సార్లు మీ ఆఫీసుకి ఫోన్ చేశాను. కవరేజికెళ్ళి వున్నాడని జవాబు.మొబైల్ నెంబర్ లేదుగా. లక్కీగా దొరికావ్" ఆమె కంఠంలో సంతోషం గమనించాను.

ఆమే కాదు, సుమారు ఒకటిన్నర సంవత్సరం తర్వాత లీల గొంతు అలా ఫోన్‌లో వింటుంటే, నా ఆనందం అర్ణవమైంది.

"డిల్లీ నుండి ఎప్పుడొచ్చావ్?"

"నిన్ననే వచ్చాను."

"కొద్దిరోజులు ఉంటున్నారా?"

"ఉంటున్నారా అంటే, నేను మావారితో కలసి రాలేదు. ఒక్కదాన్నే వచ్చాను. మమ్మీ డాడీ కాశీ టూర్ వెళుతుంటే, ఓ వారంరోజులు ఇంట్లో వుండాల్సి వచ్చింది. ఈ సాయంత్రం ఆరింటికి వారిద్దరూ ట్రెయిన్‌లో వెళ్ళిపోతున్నారు. రాత్రి ఏడింటి నుంచి ఏడు రోజులు ఈ లంకంత కొంపలో నేనొక్కదాన్నే" ఆమె చివరి పదం నొక్కి మరీ పలికింది.

నా చెయ్యి ఫోన్ చుట్టూ బిగుసుకుంది. ఆ క్షణం లీల గనుక నా ఎదురుగా వుండి వుంటే మాత్రం అంత మంచి శుభవార్త చెప్పినందుకు ఆమెను ముద్దులతో ముంచెత్తి వుండేవాడిని.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sowndaryalahari+Kathalu**

* * *